# దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల

కలెక్టర్ గరిమ అగ్రవాల్

2 లో...


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 13 జూన్, 2026 | పేజీలు : 08


# వేగవంతంగా ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

- జాప్యానికి తావు లేకుండా చూడాలి
- మూడు నెలల్లో ప్రక్రియ పూర్తి కావాలి
- సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్లు
- కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్ :** జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్–2010 అమలు, ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అనుమతుల జారీ ప్రక్రియపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆసుపత్రుల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులను సంబంధిత అధికారులు సంయుక్తంగా సమన్వయంతో తనిఖీలు చేయాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అనుమతులను పరిశీలించిన అనంతరం మాత్రమే నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్‌ఓసీలు) జారీ చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మూడు నెలల లోపల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్ప్‌లైన్ ద్వారా ఇతరత్రా ఇబ్బందులు..రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలు, సాంకేతిక సమస్యలు, అనుమతుల అంశాలపై మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో



ఉండేందుకు ప్రైవేట్ వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్–2010 ప్రకారం అన్ని వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్ పొందడం ద్వారా వైద్య సేవల నాణ్యత, పారదర్శకత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతుందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీరామ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి నీలిమా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నా
## కదలని విద్యా శాఖ

- కార్పొరేట్ స్కూళ్ళతో అధికారులలో పాయికారి ఒప్పందాలు
- నారాయణ, శ్రీ చైతన్య, మేధ మోరల్,
- గౌతమీ స్కూళ్ళ  గోదాం దోపిడీ
- అధికారుల అండతోనే నిర్మల్‌లో విద్యా చట్టాల ఉల్లంఘన




**ప్రజాపక్షం / నిర్మల్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల నిరంకుశ పోకడలు, ఆర్థి దోపిడి పతాక స్థాయికి చేరాయి. విద్యా చట్టాలను నడిరోడ్డుపై తుంగలో తొక్కుతూ నిరుపేద, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని  జలగల్లా పీల్చేస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్, గౌతం మడల్ స్కూల్  వంటి ప్రముఖ కార్పోరేట్  సంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. విద్యాశాఖ నియమ నిబంధనల ప్రకారం ఏ విద్యా సంస్థ కూడా పాఠశాల ప్రాంగణంలో వ్యాపార లావాదేవీలు నిర్వహించకూడదు, కానీ నిర్మల్‌లో మాత్రం ఇందుకు భిన్నంగా, ఏకంగా పాఠశాల

2 లో...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో...
## వేగం పెంచాలి

- ఇండ్ల పురోగతిని అధికారులు పరిశీలించాలి
- జిల్లాలో 2,834 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,798 ముగ్గు పోశామని, 5,014 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4,362 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,012 స్లాబ్ లెవెల్ లో, 2,834 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు.ప్రతి ఎంపీడీఓ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం కావాలని మండలానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రడట కారం ముందుకు వెళ్లి.. ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్దిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. వడ్రంగి ఇతర పని వారి వివరాలు లబ్ధిదారులకు అందుబాటులో

2 లో...

# రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నా కదలని విద్యా శాఖ

(మొదటి పేజీ తరువాయి)

గదులనే గోదాములుగా మార్చేసి టన్నుల కొద్ది పుస్త కాలు, యూనిఫారాలు, ఇతర స్టేషనరీ సామాగ్రిని పెద్ద ఎత్తున నిల్వ ఉంచారు. వీటిని బయట మార్కెట్ ధరల కంటే మూడు రెట్లు అధిక ధరలకు సామాన్య విద్యార్థులకు బలవంతంగా అంటగడుతూ యథే చ్ఛగా దందా సాగిస్తున్నారు.

### సాక్ష్యాలతో దొరికినా నిమ్మకు నీరెత్తిన విద్యాశాఖ !

ఈ బహిరంగ విద్యా వ్యాపారాన్ని తల్లిదండ్రులపై సాగుతున్న ఆర్థిక భారాన్ని అరికట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రధాన విద్యార్థి సంఘాలు ఐక్యంగా రంగం లోకి దిగాయి. నిర్దిష్టమైన సమాచారంతో, ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ఐ , పిడిఎస్‌యు, ఏబీవీపి మరియు ఎన్ ఎస్‌యూ సంఘాల నాయకులు సదరు కార్పొరేట్ పాఠశాలలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. పాఠ శాల ఆవరణలోనే యథేచ్ఛగా సాగుతున్న అక్రమపుస్త కాల విక్రయాలను, దానికి సంబంధించిన భారీ గోదా ములను విద్యార్థి సంఘాల నాయకులు ఆధారాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విద్యా చట్టం కళ్ళముందే బట్టబయటలుగా ఉల్లంఘనకు గురవు తుండటంతో దీనిపై తక్షణమే స్పందించి సీజ్ చేయా లని జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అయినప్పటికీ అధికారులలో కనీస చలనం లేకపోవడం గమనార్హం సాక్ష్యాలతో సహ ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించకపోవడం, కనీసం నోటీసులు కూడా జారీ చేయకపోవడం చూస్తుంటే విద్యాశాఖ ఉన్నతా ధికారులు సదరు కార్పొరేట్ యాజమాన్యాలతో ముందే లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారా అనే అనుమానాలు బలంగా వ్యక్తమవతున్నాయి.

### బుక్కులు కొంటేనే స్కూల్‌కు రావాలి.. నారాయణ స్కూల్ హుకుం

మరోవైపు నిర్మల్ జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్ యాజమాన్యం ఏకంగా 10వ తరగతి చదువు తున్న విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తీసుకువ స్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వార్షిక ఫీజు మొత్తాన్ని ఒకేసారి కట్టాలని, అలాగే పాఠశాల యాజమాన్యం నిర్ణయించిన అధిక ధరల బుక్కులను ఇక్కడ కొనుగోలు చేస్తేనే పాఠశాలల లోపలికి రానిస్తా మని లేదంటే క్లాసులకు అనుమతించేది లేదని నిరం కుశంగా హుకుం జారీ చేయడం తీవ్ర కలకలం రేపు తోంది. ఇలాంటి బలవంతపు వసూళ్ళు విద్యా హక్కు చట్టానికి పూర్తిగా విరుద్ధమైనప్పటికీ, చట్టాలను కఠి నంగా అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన జిల్లా విద్యా శాఖ అధికారి, మండల విద్యాశాఖాధికారి మాత్రం ఈ తీవ్రమైన వ్యవహారంలో పూర్తిగా కళ్ళు మూసుకుని కూర్చున్నారు. కార్పోరేట్ సంస్థల అక్రమ దందాకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో క్షేత్రస్థాయిలో నిరసనలు హోరెత్తుతున్నా అధి కారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### పెద్ద కుంభకోణంపై జిల్లా కలెక్టర్ నేరుగా చర్యలు చేపట్టాలి

ఈ మొత్తం వ్యవహారం వెనుక విద్యాశాఖాధికారు లకు కార్పోరేట్ పాఠశాలల యాజమాన్యాలకు మధ్య పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు నడుస్తున్నాయని, ఇదొక పెద్ద కుంబకోణమని విద్యార్థి సంఘాల నాయ



కులు, విద్యా వంతులు మరియు తల్లిదండ్రులు ఆరో పిస్తున్నారు. అవినీతితో ఊడికిపోయిన జిల్లా విద్యా శాఖ అధికారులపై తమకు ఏమాత్రం నమ్మకం లేదని, నేరుగా జిల్లా కలెక్టర్ గారే ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో సాగు తున్న అక్రమ పుస్తకాల విక్రయాలను వెంటనే నిలిపివే యాలని, ఫీజుల దోపిడీని అరికట్టాలని, కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న అధికారులపై శాఖాపర మైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి కఠిన నిర్ణయాలు, తీసుకోకపోతే రాబోయే రోజుల్లో అన్ని విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తా మని, అవసరమైతే జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు విని యోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్విని యోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగ తిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇండ్ల నిర్మాణాలకు ఎక్కడా ఇసుక కొరత లేదని స్పష్టం చేశారు. హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధ వరావు, డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏఈలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం అందజేశారు. బోయి నపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొముర వ్వకు నలుగురు పిల్లలు. వారిలో ఇద్దరు దివ్యాంగులు. దివ్యాంగురా లైన సాగరిక, దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు. వారికి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు.కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు. ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను కలిసి తమ ఇబ్బం దులను విన్నవించారు. పిల్లలను చూసుకోవడం కోసం తాను ఇంటికే పరిమితమై పోయినది. కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థి తుల్లో ఉన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధి కారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. దీంతో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీ రాజం ను జిల్లా కలె క్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు పారమిత విద్యార్థులు

ప్రజాపక్షం / కొత్తపల్లి : నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె.విశిష్ట, 8వ తరగతి చదువుతున్న ఎ.నిహారిక 5వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలలో పాల్గొంటున్నారని ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలి పారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా బాక్సింగ్ క్రీడా సమాఖ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల బాక్సింగ్ ఛాంపి యన్‌షిప్ పోటీలలో పారమిత విద్యార్థులు కె.విశిష్ట 6467 కేజీలు విభాగంలో, నిహారిక 4649 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబ రిచి జూన్ 13న హైదరాబాద్ నగరంలోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో తెలంగాణ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనబోతున్నారని అన్నారు. పాఠ శాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులతో పాటు బాక్సింగ్ కోచ్ ఎ.రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్, రశ్మిత, అనుకర్ రావు, వినోద్ రావు, వియుఎం ప్రసాద్ రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్,సమన్వయకర్త శ్రీనాథ్ లు అభినందించారు.

# సంఘాలు - ఎన్నికలు

ప్రజాపక్షం / గంగాధర : గంగాధర మండలం గట్టుబూత్కూర్ గ్రామంలో సీతారామ రైతు సేవా సంఘం నూతన కమిటీ ఎన్నికలు గ్రామ సర్పంచ్ మలకపురం రాజేశ్వరి రాజేశం గౌడ్, ఉప సర్పంచ్ గుండ కనకయ్య ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కంకణాల కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండా రాజ మల్లు, ఉపాధ్యక్షులుగా పొత్తూరి మల్లయ్య, మారాజు లింగయ్య, కోశాధికారిగా సాయిల శ్రీనివాస్, కార్యదర్శులుగా బుర్ర సత్తయ్య, ఉప్పునేటి కనకయ్య, శనిగరం రాయమల్లులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, రైతుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని రైతులం దరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఎన్నికైన కమిటీ సభ్యు లకు శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్‌లో చేసిన పనులకే మళ్లీ టెండర్లు

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ నగరపా లక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పనులకే మళ్లీ టెండర్లను పిలిచి డబ్బులు గుంజాలని చూసిన కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రజాప్ర తినిధులపై చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలని సిపిఐ నగర కార్య దర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్య దర్శులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కరీంన గర్ నగరంలో జరిగే అభివృద్ధి పనుల్లో గతంలో చేసిన పనులను సాధారణ నిధు లతో చేసి మళ్లీ యూడిఐఎఫ్ పనులలో చేర్చడం చూస్తుంటే కరీంనగర్ నగరపాలక సంస్థలో ఏ మేరకు అవినీతి జరుగుతుందో అర్థమవుతుందన్నారు. చేసిన పనికి మళ్లీ టెండర్లు వేసి ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చూసిన కాంట్రాక్టర్లను బాక్ లిస్టులో పెట్టాల న్నారు. ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమిష నర్ గా ఉండి ఇంత అవినీతి జరుగుతుం డడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా టెండర్లు పిలిచిన పనులకు పని ప్రారంభ సూచిక ఇంటి నెంబర్ ను వాడతారని తాజాగా రిపీట్ అయిన పనుల్లో ఇంటి నెంబర్లను ముందు నుంచి వెనక్కి లేదా కాస్త ముందుకు జరిపి అటు ఇటుగా మార్చి టెండర్లు పిలిచారని, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నిబంధనల ప్రకారం ఒక సిసి రోడ్డు, సీసీ డ్రైనేజీ జీవిత కాలం 15 నుండి 20 సంవత్సరాలుగా ఉంటుందని, కానీ దాదాపుగా రెండు మూడేళ్ల కిందటే వేసినా రోడ్లను తాజాగా యూడిఐఎఫ్ నిధులతో చేపట్టడం అవినీతికి పరాకాష్ట అని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని నగరంలో జరుగుతున్న పనులపై విచారణ జరిపితే ఇలాంటి రిపీటెడ్ వర్క్స్ అనేకం ఉంటాయని ఇంత అవినీతి జరుగు తుంటే కమిషనర్ ఏమి చేస్తున్నట్లని వారు ప్రశ్నించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలి

ప్రజాపక్షం/కరీంనగర్: ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, పోలీసు శాఖ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సమన్వయంతో కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా కార్మిక శాఖ అధికారి ప్రసాద్, జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ గీతాభవన్ చౌరస్తా వరకు కొన సాగింది. ర్యాలీ సందర్భంగా వివిధ దుకాణాలు, వాణిజ్య సంస్థలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులు పనిచేస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. బాల కార్మి కులు లేని దుకాణాల యజమానులకు అవగాహన కల్పించి, బాల కార్మికుల రహిత దుకాణం స్టిక్కర్లను అంటించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాల కార్మి కులు కనిపించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి చంద్రప్రకాశ్ రెడ్డి, సీడీపీఓలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ సిబ్బంది శాంత, తిరుపతి, కార్మిక శాఖ అధికారులు, పోలీసు టాస్క్



ఫోర్స్ సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్‌బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చిత్ర మిశ్రా పిలుపుని చ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పురస్క రించుకొని శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కార్మిక శాఖ రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 ఏళ్లలో పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. వారు పాఠశాలకు వెళ్లి చదువుకు నేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. బాల కార్మికులు కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# స్వచ్ఛ పాఠశాల కార్యక్రమానికి బిజెపి సన్నాహాలు

ప్రజాపక్షం / గంగాధర : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకొని 13వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు గంగాధర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో 13వ తేదీన ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించనున్నారు. కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమానికి సన్నాహకంగా శుక్రవారం బూరుగుపల్లి, గర్శకుర్తి, కొండయ్యపల్లి, వెంకటాయపల్లి గ్రామాల్లో టిఫిన్ బైఠక్ చర్చ నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయ డంపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదం



డ్రులు పెద్దఎత్తున పాల్గొనాలని నాయకులు పిలుపుని చ్చారు. ప్రశాంత్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, సర్పంచ్‌లు గంకిడి చంద్రారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, మండల ఉపా ధ్యక్షులు బొమ్మకంటి రాజిరెడ్డి, మల్యాల పోచయ్య, నాయ కులు దాసరి ఆంజనేయులు, చిందం ఆంజనేయులు, రావుల సత్యనారాయణ, తిరుపతి గౌడ్, కత్తి లక్ష్మణ్ తది తరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్, బైక్ రైడర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (TOMCOM) ద్వారా, దుబాయ్‌లో క్యాబ్ డ్రైవర్లు మరియు బైక్ రైడర్ల విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.23 నుండి 45 సంవత్సరాల వయస్సు గలిగి,చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, సంబంధిత డ్రైవింగ్/రైడింగ్ అనుభవం,ప్రాథమిక ఇంగ్లీష్ మాట్లాడటం, చదవడం తెలిసిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ ఉద్యోగాలకు 100% కమిషన్ ఆధారిత ఆదాయం ఉంటుందని,పనితీరు ఆధారంగా క్యాబ్ డ్రైవర్లకు నెలకు సుమారు AED 2,500 నుండి AED 4,000 (సుమారు 64,850 నుండి 1,03,770) వరకు, బైక్ రైడర్లకు నెలకు సుమారు AED 2,500 (సుమారు 64,850) వరకు సంపాదించే అవకాశం ఉంటుందని,దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 25, 2026. ఆసక్తి గల అభ్యర్థులు నోటీసులో ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేసి, తమ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తుది ఎంపిక అనేది యజమాని అవసరాలు, పత్రాల పరిశీలన, వైద్య పరీక్ష, CID/సెక్యూరిటీ క్లియరెన్స్, కంపెనీ నిబంధనలకు లోబడి ఉంటుందని, మరింత సమాచారం కోసం అభ్యర్థులు 9440049520, 9440048590 నంబర్లలో సంప్రదించగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 202627 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్) 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు గడువు జూన్ 15వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/ లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/ లోపు ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం,ఆదాయం,పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 15వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నెంబర్లు 9014327045, 9989354155 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక బిఆర్ఎస్

### మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**ప్రజాపక్షం / జమ్మికుంట :** తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవంతోపాటు స్వాభిమానానికి ప్రతీకగా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందని, తెలంగాణ సాధన నుంచి మొదలు రాష్ట్ర అభివృద్ధి వరకు ప్రతి అడుగులోనూ బిఆర్ఎస్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మాజీ మంత్రి టి.హరీశ్ రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణం ఎంపిఆర్ గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో సభా ప్రాంగణం గులాబీమయంగా మారింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జి రాకేశ్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్‌లు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అని సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేసిన పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని రానున్న రోజుల్లో గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని కార్యకర్తల శ్రమనే పార్టీకి బలమని వారి త్యాగాలు ఎప్పటికీ వృథా కావని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. దళిత బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ డంపింగ్ యార్డు అంశంపై ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులను ప్రశ్నించడానికి బిఆర్ఎస్ ఎప్పుడూ వెనుకాడదన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు

### ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన.. కార్యదర్శి మచ్చ రమేష్



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ జూనియర్ కాలేజీలు నిబంధనలు పాటించడం లేదని, నిబంధనలు పాటించని కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏవో సుధాకర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని ఆల్ఫోర్స్, ట్రినిటీ,ఎస్ఆర్, కోట, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా కళాశాలలు నిర్వహిస్తున్నారని, అడ్మిషన్ ఫీజుల పేరిట రూ.5 వేల నుండి మొదలుకొని ఏసీ, నాన్ ఏసి క్యాంపస్లు అంటూ లక్షలాది రూపాయలు విద్యార్థుల నుండి ఫీజుల రూపేన వసూలు చేసి విద్యను అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజులే కాకుండా స్టడీమెటీరియల్, యూనిఫామ్,టీ షర్ట్స్ కూడా కళాశాల ఆవరణ అమ్ముతున్నారని కొన్ని కళాశాలలో తరగతులు ఒకచోట ఉంటే పరీక్ష ఫీజులు మరొక చోట కడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, పీఆర్వోలు అడ్మిషన్ చేయించిన సమయంలో ఒక ఫీజు వసూలు చేస్తూ మళ్ళీ జాయిన్ అయిన తర్వాత ఇంకో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయా కళాశాలలో అదనపు ఫీజుల పేరిట డిపాజిట్ చేయాలని నిబంధనలు పెడుతున్నారని, జూనియర్ కళాశాలపై వెంటనే విచారణ జరిపించాలని, ఆయా కళాశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ లపై అంటించాలని, ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆయా కళాశాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ప్రైవేట్ ఆసుపత్రిలో విధిగా గర్భిణీ వివరాలు నమోదు చేయాలి

### వైద్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** శుక్రవారం రోజున సమగ్ర జిల్లా అధికారుల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బందికి యూవిన్ (UWIN) పోర్టల్‌పై శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డా. కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు కూడా యూవిన్ పోర్టల్‌లో గర్భిణీ స్త్రీల నమోదు, అలాగే నవజాత శిశువులకు అందించే టీకాల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. యూవిన్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియ,డేటా ఎంట్రీ విధానం మరియు ఇతర సాంకేతిక అంశాలపై ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించబడిందనీ, ఈ శిక్షణా కార్యక్రమాన్ని డా. బి. కిరణ్ కుమార్,ప్రోగ్రామ్ అధికారి, మరియు అఖిల, వి.సి.సి.ఎం.లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. బి.శ్రీరాములు మరియు జిల్లాలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

## మందు బాబుకు 10 రోజుల జైలు శిక్ష విధించిన జడ్జి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో ట్రాఫిక్ పోలీసులు చట్టపరంగా కోర్టులో హాజరు పరుస్తున్నారు. మిగతా 5 మందికి రూ.5100/ లు జరిమానా విధించినట్లు తీర్పులో పేర్కొన్నారని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి శ్రీనివాస్ వివరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ కంప్యూటర్ సైన్స్ ,ఇంగ్లీష్ ,గణితం బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు.ఇంగ్లీష్,బీఈడీ,గణితం బోధనకు బీఎస్సీ మ్యాథ్స్ ,బిఈడి, TET, అర్హతలతో పాటు బోధనలో అనుభవం ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినికి రాష్ట్రస్థాయి ర్యాంక్

**ప్రజాపక్షం / రామడుగు :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల వెల్లడించిన ఫలితాలలో రామడుగు మోడల్ స్కూల్ విద్యార్థిని కడారి రిష్మిత ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విభాగంలో 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కోలా రమేశ్ విద్యార్థిని అభినందించి బొకే అందజేశారు. తమ విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు రావడం పట్ల మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## యువతలో జీవన నైపుణ్యాలను పెంపొందించాలి

### లయన్ జిల్లా గవర్నర్ కోదండరామ్ సింహరాజు

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** యువ భారతంలోని అతి ముఖ్యమైన విభాగం అయిన కౌమార యువతలో సరైన ఆధునిక జీవన నైపుణ్యాలను పెంపొందిస్తేనా రేపటి భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభిస్తుందని లయన్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరామ్ అన్నారు. కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్ఈ) ప్రాంగణంలో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ టీచర్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీనేజ్ యువత శరీరంలో వచ్చే హార్మోన్ మార్పులకు అనుగుణంగా వారి మానసిక స్థాయిని సరైన పద్ధతిలో మార్గదర్శనం చేయడానికి లయన్స్ క్వెస్ట్ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని శిక్షణ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన లయన్ ఎం.భద్రేశం మాట్లాడుతూ మార్కులు, ర్యాంకుల చుట్టూ తిరుగుతున్న నేటి విద్యా విధానంలో పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి కృషి జరగడం లేదని తెలిపారు. మన పునాదులను నేటి టీన్స్‌కు పరిచయం చేయాల్సిన అవసరం ఉదన్నారు. చైర్మన్ లయన్ కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థి చుట్టూ సహచరులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజం వలయం ఏర్పడిందని దీని ప్రాముఖ్యతను పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. సభాధ్యక్షత వహించిన లయన్ పి.ప్రవీణ్ మాట్లాడుతూ రూ.5 లక్షలు వెచ్చించి చేస్తున్న లయన్స్ క్వెస్ట్ టీచర్ల శిక్షణకు ఈ పాఠశాల అర్హత సాధించడం హర్షణీయమని అన్నారు. 2 రోజుల ఈ కార్యక్రమంలో మాస్టర్ రేణుక, ప్రిన్సిపల్ ప్రియదర్శిని, విజన్ స్కూల్ ఉపాధ్యాయులు ఐదుగురు, సెయింట్ జార్జ్ పాఠశాలకు చెందిన 24 టీచర్లు, ఐదుగురు ప్యారడైజ్ స్కూల్ కు చెందనవారు శిక్షణకు హాజరయ్యారు. శాతవాహన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎం.మహేందర్, జిఎల్‌టీ కోఆర్డినేటర్ ఈ.రమేశ్, రీజియన్ చైర్మన్ లయన్ వి.జగదీశ్వరాచారి, కార్యదర్శి జి.చంద్రశేఖర్, కోశాధికారి పి.సురేందర్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## యశోదలో క్యాన్సర్ చికిత్సకు అధునాతన హైపర్‌సైట్ టెక్నాలజీ

### ప్రముఖ ఆంకాలజీ నిపుణుడు రామకృష్ణ ప్రసాద్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** భారతదేశంలోనే మొదటిసారిగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో అత్యాధునిక హైపర్‌సైట్ టెక్నాలజీతో క్యాన్సర్ మహమ్మారిని జయించడానికి వైద్యంతో పాటు రోగికి ఉండే మనోధైర్యమే అత్యంత కీలకమైన ఆయుధమని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సరికొత్త మిషన్ దేశంలో ఎక్కడా లేదని కేవలం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతాన్ని ఖచ్చితంగా గుర్తించి కేవలం ఆ భాగాలను మాత్రమే రేడియేషన్ అందిస్తారు. దీంతో చుట్టుపక్కల ఉండే ఆరోగ్యకరమైన శరీర భాగాలపై దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని అన్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆసుపత్రి తరఫున ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరిజ్ఞానంతో ఇప్పటికే అనేకమంది క్యాన్సర్ రోగులకు విజయవంతంగా చికిత్స అందించి వారిని కోలుకునేలా చేశామని వివరించారు. కరీంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఆసుపత్రి ప్రతినిధి శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.



## బడి బాట కార్యక్రమం అవగాహన



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల గ్రామా పాలక మండలి సభ్యులు బడి బాట కార్యక్రమం లో ఇంటింటికి వెళ్లి పాఠశాల వయస్సు గల పిల్లలను బడిలో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యు లు, గ్రామ యువజన సభ్యులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొని గ్రామ ప్రజలకు విద్య ప్రాముఖ్యతను వివరించారు. అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామంలోని ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని ప్రచారం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** 20262027 విద్యా సంవత్సరం కు గాను మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు.సందర్భంగా శుక్రవారం రాఘవపేట గొర్రెపల్లి రాఘవపేట్ రేగుంట తదితర గ్రామాల్లో ప్రభుత్వ కళాశాల ప్రాముఖ్యతపై వివరిస్తూ కళాశాల ప్రత్యేకతలను తెలియజేసి విద్యార్థులు అడ్మిషన్ తీసుకునేలా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నంచర్ల రాజేష్, సంతోష్ కుమార్,రాజేందర్,మహేష్,శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

### పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలి



**ప్రజాపక్షం/జగిత్యాల :**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటి చంద్ర శేఖర్ డిమాండ్ చేశారు.గ్రామ పంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా CITU జగిత్యాల జిల్లా కార్యదర్శి కోమటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంలో 6 మాసాల పాటు కార్మికులకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం సేకరించిందన్నారు. ప్రస్తుతం పెరిగిన జనాభా ప్రకారం జనాభా అవసరాల కోసం నియమించుకున్న కార్మికులకు పని భద్రత కల్పించాలన్నారు.60 సంలు పైబడిన, అనారోగ్యంపాలైన, సహజ మరణం, ప్రమాదంలో మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు మొదటి ప్రాధాన్యతనిచ్చి పని కల్పించాలన్నారు. వారసులు లేని కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యాలను కల్పించాలని కోరారు.కార్మికుల పైన వేధింపులు,ఇష్టానుసారంగా తొలగిస్తున్న వారి పైన ప్రభుత్వం జోక్యం చేసుకొని అట్టివారి పైన చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలన్నారు.ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లలో జమ చేయాలని, పంచాయితీ సిబ్బందిని 2వ పిఆర్సిలో గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలన్నారు.జీవో నెం.51 సవరణ చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, ప్రమాదం జరిగి మరణించిన సిబ్బందికి రూ.20 లక్షల నష్టపరిహారం, కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం, కార్మికులందరికి రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశా రు.మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం రూ. 30,000/లు ఆర్థిక సహాయంఅందించాలన్నారు. పంచాయతీ కార్మికులందరికి ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం AO గారికి డిమాండ్ల కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పులి మల్లెషం, జిల్లా కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు న్యాతరి మల్లవ్వ, నాయకులు లింగయ్య,రాజ్ నాయక్, చిన్న లింగయ్య,పోచయ్య, సత్తయ్య,రేఖ,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి ఘన సన్మానం




**ప్రజాపక్షం/మెట్‌పల్లి :**తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చంపాపేట్ సాము సరస్వతి గార్డెన్స్‌లో నిర్వహించిన అభినందన సత్కార కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని ఘనంగా సన్మానించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆర్యవైశ్య సమాజం నుంచి ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు విశేష సేవలందిస్తున్నందుకు గాను ఆయనకు ఈ సత్కారం అందజేశారు.కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ & టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మాజీ మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యుడు టీ.జి. వెంకటేష్ హాజరై చైర్మన్ మైలారపు లింబాద్రిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, తనను సత్కరించిన ఆర్యవైశ్య మహాసభ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారం కూడా నిర్వహించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన పలువురు ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు,ప్రజాప్రతినిధులు,సమాజ ప్రముఖులు,పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య బంధువులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని సిరిపూర్ గ్రామ శివారులోని ఆయిల్ పామ్ తోటలో పనిచేస్తున్న రత్నాపూర్ గ్రామానికి చెందిన పట్నం గంగాధర్ (50) సంవత్సరాల అనే వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడని ఎస్సై అనిల్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గంగాధర్ గత కొంతకాలంగా ఐలాపూర్ గ్రామానికి చెందిన గోనే మురళి అనే వ్యక్తికి సిరిపూర్ గ్రామ శివారులో ఉన్న ఆయిల్ పామ్ తోటలో జీతం చేస్తున్నాడని,రోజు వారిలాగే ఉదయం పనికి వెళ్లిన గంగాధర్ తోట పక్కనే ఉన్న డీ 29 కెనాల్ నుండి తోటకు నీరందించే క్రమంలో మోటార్ కు సంబంధించిన పాకిన్ తాడు రిపేర్ చేస్తుండగా విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదవశాత్తు షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడని మృతుడీ భార్య సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకునీ దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలను తెలిపారు.

# మొక్కజొన్న బకాయిలు వెంటనే చెల్లించాలి

### తహసీల్దార్‌కు రైతుల వినతి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రైతులు తహసీల్దార్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్నలు విక్రయించి నెలరోజులు గడిచినా రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు డబ్బులు జమ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు,ఎరువులు,ట్రాక్టర్ అద్దె, కూలీల ఖర్చులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రెండు రోజుల్లో మొక్కజొన్న బకాయిలతో పాటు రైతు భరోసా నిధులను కూడా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో బద్దం శ్రీనివాస్ రెడ్డి,కోరుట్ల రాజారెడ్డి,గుజ్జుల నర్సారెడ్డి,కోరుట్ల అనంతరెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.

# పందుల స్వైర విహారంతో ఇబ్బందులు పడుతున్నాం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మేజర్ గ్రామపంచాయతీ మల్లాపూర్ గ్రామంలోని నాలుగు ఐదు వార్డుల్లో పందుల స్వైర విహారం చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పందుల బెడద ను తొలగించాలని గ్రామ సర్పంచ్ కి, పంచాయతీ కార్యదర్శికి కాలనీకి చెందిన కుంట రాజు శుక్రవారం వినతి పత్రం అందించారు. రెండు వార్డుల్లో విపరీతంగా పందుల బెడద ఉండడంతో ఇబ్బంది పడుతున్నామని పిల్లలపై వృద్ధులపై పలుమార్లు దాడులు చేశాయని, సీజనల్ వ్యాధులు ప్రబలి అవకాశం ఉన్నందున గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పందుల బెడదని తొలగించి కాలనీవాసులను ఆదుకోవాలని ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

# అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ కంప్యూటర్ సైన్స్ ,ఇంగ్లీష్ ,గణితం బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టు లు ఖాళీగా ఉన్నాయని అర్హులైన మహిళా అ భ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు.కంప్యూటర్ సైన్స్ బోధనకు బిఈడి లేదా బీటెక్ సి ఎస్ సి, ఐ టి ఎం ఎస్, ఇంగ్లీష్ బోధనకు ఇంగ్లీష్ బోధనకు ఇంగ్లీష్,బీఈడీ,గణితం బోధనకు బీఎ స్సీ మ్యాథ్స్ ,బిఈడి, TET, అర్హతలతో పా టు బోధనలో అనుభవం ఆసక్తి కలిగిన మ హిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జూన్ 16 సాయంత్రం 4:30 గంటలకు వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

# విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాని మోదీ లక్ష్యం

### ధోనికెల నవీన్



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సుపరిపాలన దినోత్సవాల నేపథ్యంలో మెట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనికెల నవీన్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు.అటల్ పెన్షన్ యోజన ద్వారా కోట్లాది మందికి పెన్షన్ భద్రత కల్పించడంతో పాటు, జనధన్ ఖాతాలు,ఉజ్వల పథకం ద్వారా ఎల్పీజీ కనెక్షన్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు.అలాగే ఉచిత టీకాల కార్యక్రమం, ఈసంజీవని సేవలు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు గృహాల నిర్మాణం, సౌరశక్తి ప్రోత్సాహం, డిజిటల్ సేవల విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా దేశాభివృద్ధికి మోదీ కృషి చేశారని అన్నారు.ప్రపంచంలో ఏ ప్రధాని చేయని విధంగా ప్రజా సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని పాలన అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశంలో సుపరిపాలన అందించడంలో ప్రధాని మోదీ విజయవంతమయ్యారని నవీన్ అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్ బొడ్ల వసుధ నాగేష్, బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి, జుంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్,బత్తుల జగదీశ్వర్,మద్దెల లావణ్య, తోకల సత్యనారాయణ, సుంకే అశోక్, రజిని,లాస్య,పాసికంటి శ్రీనివాస్,శంకు ప్రసాద్,శంభోజి వివేక్,ఫిరోజ్ హైమద్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ :** మండలంలోని వాడీ గ్రామంలో మహిళ శక్తి భవన నిర్మాణానికి ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చిన్నబాల్‌రాజ్‌తో కలిసి శుక్రవారం భూమిపూజ చేసి మాట్లాడారు. మహిళ స్త్రీశక్తి భవన నిర్మాణాలతో మహిళలకు, డ్వాక్రా సంఘాల నిర్వహణకు ఎంతో సౌకర్యవంతంగా మారనుందన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మహిళ శక్తి భవన నిర్మాణాలకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగామోహన్, ఇలియాస్, మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ రైతులకు శాపంగా మారింది

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా పంపిణీ కోసం తీసుకొచ్చిన యూరియా యాప్ ప్రస్తుతం రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందని బీజేపీ మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ యూరియా యాప్ అమలుతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యాప్‌లో తక్షణమే మార్పులు చేసి మండలాన్ని యూనిట్‌గా కాకుండా పిఎసిఎస్, ఎఫ్‌ఎసిఎస్ ఆధారంగా గ్రామస్థాయిలోనే యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు సులభంగా ఎరువులు అందేలా యాప్‌లో మార్పులు చేసి పిఎసిఎస్, ఎఫ్ఎసిఎస్ కేంద్రాల ద్వారా గ్రామాల్లోనే యూరియా పంపిణీ జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుప్కల్ సర్పంచ్ నర్సింగ్‌రావు, చేంగల్ ఉపసర్పంచ్ నాతి మోహన్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బిర్రు రామకృష్ణ, ఉపాధ్యక్షులు మహేందర్, బీజేవైయం మండల అధ్యక్షులు శెట్టి ప్రేమ్‌చంద్, గంగాధర్, నవీన్, నారాయణ, అరుణ్‌నాయక్, మహిపాల్, లింబాద్రినాయక్, అన్వేష్, రైతుల పాల్గొన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/నర్సాపూర్ (జి) :** నర్సాపూర్ జి మండలం గొల్లమాడ గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు విద్యాభిమానులు కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ బాల బాలిక విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ఇంటింటికి వెళ్ళి తల్లి దండ్రులకు విద్యా ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన బోధన వంటి సౌకర్యాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు.

# అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనుమతి లేని ప్రయివేటు విద్యాసంస్థలపై జిల్లా విద్యాదికారి, మండల విద్యాధికారులు చర్యలు చేపట్టాలని, అనుమతి లేని విద్యాసంస్థల పేర్లను పత్రికాముఖంగా ప్రజలకు తెలియజేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా విద్యా సమస్యలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనుమతి లేని విద్యాసంస్థలలో పిల్లల్ని చేర్చుట ద్వారా అధిక ఫీజులతో పాటు విద్యార్తులు తమ అమూల్యమైన విద్యా సంవత్సరాన్ని కోల్పోతున్నారని అన్నారు. వీటివల్ల విద్యార్తులు, వారి తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మండల విద్యాధికారులు పాఠశాల ఏర్పాటుకు మౌలిక వసతుల కల్పన ఉందా లేదా అన్న పరిస్తితులు గమనించలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. పాఠశాల విద్యాశాఖాధికారులు ఆర్ జేడి లాంటి వారి అనుమతులు ఉన్నాయని చెబుతూ జిల్లాలో పాఠశాల నెలకొల్పుతున్నారని అట్టి పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనను గమనించాల్సిన మండల విద్యాధికారులు నిమ్మకున్నట్టు ఉన్నారని ధ్వజమెత్తారు. మండల విద్యాధికారుల ఉదాసీనత వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బలి పశువులు గావిస్తున్నారని ఆరోపించారు. జూన్ 15 నాటికి జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆమోదం లేని ఎన్ని పాఠశాలలపై చర్యలు తీసుకున్నారు అన్న విషయాన్ని బహిర్గతం చేయాలని లేనియెడల మంగళవారం 16న ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుబోధ్, జిల్లా సహాయ కార్యదర్శి కుశాల్, జిల్లా నాయకులు రంజిత్, విరాజ్, టోకు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

### విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు ఆదేశం



**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. కాలేజీ ఆవరణను పరిశీలించిన సందర్భంగా ప్రహరీ లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, నర్సింగ్ కాలేజీ వద్ద పరిసర ప్రాంతాలలో పోలీసులు పెట్రోలింగ్ చేసేలా చూడాలన్నారు. తుది దశలో కొనసాగుతున్న నిర్మాణ పనుల నాణ్యతను తనిఖీ చసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులను పూ ర్తి చేయించాలని, విద్యార్థినులకు అన్ని సదుపాయాలు అ ందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరిం గ్ విభాగం అధికారులను ఆదేశించారు. తరగతి గదులను సదర్శించి విద్యార్థినులతో భేటీ అయ్యారు. విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన డైరీలు, చాక్లెట్లు, బహుమతుల ను అందించారు. నర్సింగ్ కోర్సు ఎంతో డిమాండ్ కలిగిన చక్కటి కోర్సు అన్ని ఏకాగ్రతతో ఇష్టంగా చదువుకోవాలని హితవు పలికారు. కరోనా సమయంలో పారా మెడికల్ సి బ్బంది అందించిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. సేవా భావంతో కూడిన నర్సింగ్ కోర్సుతో ఉద్యోగావకాశాలతో పాటు ఆకర్షణీయమైన వేతనాలతో విరివిగా ఉపాధికి లభించేందుకు ఆస్కారముంటుందన్నారు. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా వంటికి ఒకింత దూరంగా ఉండాలని, ఉన్నత భవిష్యత్ కోసం ప్రణాళికతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కలలను నిజం చేయాలని, అధ్యాపకులకుమంచి పేరు తేవాలని హితవు పలికారు. కాగా వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని విద్యార్థినులకు జాగ్రత్తలు సూచించారు. బాలికల రక్షణకు, వారి ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని, బయటి వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించకూడదని, బంధువులైనా సరే లోనికి రాకుండా చూడాలని, నిర్వాహకులను, సిబ్బందిని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ శేఖర్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ భూలక్ష్మి తదితరులున్నారు.

# 21న యుజి - 2026 రీ ఎగ్జామ్ కారణంగా 163 సెక్షన్ అమలు

### నిజామాబాద్ ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ ఎం. రాజేష్ చంద్ర వెల్లడి




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** జూన్ 21న (నీట్) యుజి 2026 రీ ఎగ్జామ్ పరీక్షలు రాసే విద్యార్తులందరు ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని నిజామాబాద్ ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ ఎం. రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 21న ఆదివారం (నీట్) యుజి 2026 రీ ఎగ్జామ్ పరీక్షలు జిల్లాలో 8 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నారని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి) అమలు ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుందన్నారు. ఇట్టి ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టు 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేదం అన్నారు. 21.06.2026 ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్సు షాపులు, స్టేషనరీ దుకాణాలు తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత య జమానులకు సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడుతుందని, కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీసు కమిషనర్ తెలిపారు. ఈ నిబంధనల ను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్బంగా నిజామాబాద్ ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపా రు.

## జానకంపేట్ - మరాఠ్వాడాకు మొదటి మొక్కజొన్న రేక్‌ను ప్రారంభించిన దక్షిణ మధ్య రైల్వే

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ తన సరుకుల జాబితాను పారిశ్రామిక వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులతో వైవిధ్యపరిచిందని మొట్టమొదటి మొక్కజొన్న రాక్‌ను జానకంపేట్ మరాఠ్వాడాకు ప్రారంభించబడిందని ఎస్‌సిఆర్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మొట్టమొదటి మొక్కజొన్న రాక్‌ను జానకంపేట్ నుండి మరాఠ్వాడాకు ప్రారంభించబడిన సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ చుట్టుపక్కల రైతులకు మంచి మార్కెట్ లింక్‌ను కల్పించాలన్న సదుద్దేశంతో ఆ రాకను ప్రారంభించడం జరిగిందన్నారు. మొదటి మినీ ర్యాక్ 21 వ్యాగన్లతో మొక్కజొన్న లోడ్ మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌కు బయలుదేరిందన్నారు. దీని వల్ల రైతులకు మరాఠ్వాడా ప్రాంతానికి మొక్కజొన్నను తక్కువ ఖర్చుతో, నమ్మకంగా పంపే అవకాశం లభించిందన్నారు. దీని ద్వారా రైతులకు, కొనుగోలు దారులకు ఇది చాలా ఉపయోగకరం ఇస్తుందన్నారు.

## కోర్టు భవనానికి ఆటంకం లేకుండా చెట్ల కొమ్మల తొలగింపు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** స్వంత ఖర్చులతో పనులు చేపట్టిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లెల లక్ష్మ ణ్ మండల కేంద్రంలో నిర్మాణంలోని నూతన కోర్టు భవనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు శుక్రవారం చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. కోర్టు భవనం పైభాగం పరిసర ప్రాంతాల్లో విస్తరించి ఉన్న పెద్ద చెట్ల కొమ్మలను మిషనరీ సాయంతో తొలగించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లెల లక్ష్మ ణ్ తన స్వంత ఖర్చులతో నిర్వహించటం విశేషం. నూతన కోర్టు భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో భవనానికి ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలు భవిష్యత్తులో ఇబ్బందులు కలిగింపే అవకాశముందని గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యగా వాటిని తొలగించినట్లు తెలిపారు. వర్షాకాలంలో బలమైన గాలులు, వర్షాల కారణంగా కొమ్మలు విరిగి భవనంపై పడే ప్రమాదముండటంతో పాటు నిర్మాణ పనులకు కూడా ఆటంకం కలగకుండా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే కోర్టు భవనం పరిసర ప్రాంతం పరిశుభ్రంగా సురక్షితంగా ఉండేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రజలకు మెరుగైన న్యాయ సేవలందించేందుకు నిర్మిస్తున్న ఈ భవనం నిర్మాణం ఎలాంటి అంతరాయం లేకుండా పూర్తవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ పనులు చేపట్టినట్లు మల్లెల లక్ష్మ ణ్ తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు గజ్జెల చైతన్య, సురేష్, మహేష్, గణేస్, సతీష్, అంజుమాలి, సంధ్యనాయక్, శేఖర్, లింబాద్రి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జనార్ధన్, పట్టణ అధ్యక్షులు అనంతరావు, జుబేర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు నాయకులు పాల్గొన్నారు. స్థానికులు ఈ చర్యను అభినందిస్తూ నూతన కోర్టు భవనం నిర్మాణానికి సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## 14న జాన్కంపేట్‌లో జానపద కళోత్సవాలు

### ప్రజానాట్య మండలి పిలుపు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రజానాట్య మండలి బోధన్ రూరల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో జానపద కళోత్సవాలు నిర్వహించనున్నారు. బోధన్ ఏరియా ప్రధాన కార్యదర్శి ఏం.నర్సారెడ్డి మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం ఇటీవల నిజామాబాద్ జిల్లా కమిటీ జానపద కళోత్సవాలను విజయవంతంగా నిర్వహించిందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు బోధన్ రూరల్ పరిధిలో ఈ ఉత్సవాలను జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. జాన్కంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం 8గంటలకు ఈ కళోత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ సంస్కృతిక ఉత్సవాల్లో చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలివచ్చే సుమారు వంద మంది కళాకారులతో వైవిధ్యభరితమైన ప్రదర్శనలు ఉండనున్నాయి. మహిళలచే కోలాటం, గొబ్బియాలు, కూచిపూడి, ఆంధ్రనాట్యం వంటి శాస్త్రీయ నృత్యాలు, భజన బృందాల గానలహరి, సినిమా పాటలు, జానపద గేయాల సంగీత విభారితో పాటు ప్రత్యేకంగా మహిళలచే గురుబోధ కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. తెలంగాణ జానపద కళలను ప్రతిబింబించే ఈ ప్రదర్శనలను విజయవంతం చేయడానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, కళాకారులు, కళాభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజానాట్య మండలి నాయకులు మద్దెల గంగారాం, దారం పోతన్న, సిర్పలింగం తదితరులు పాల్గొన్నారు.

# బడి దోపిడీని అరికట్టాలి

## ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్



**ప్రజాపక్షం/మంచిర్యాల:** జిల్లావ్యాప్తంగా కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార సంస్థలుగా మారి విద్యావ్యాపారం చేస్తున్నాయని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెగ్యులర్ డిఇఒ లేకపోవడంతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన తమను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరీక్షించేలా చేశారని, సమస్యలు వినేవారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, డ్రెస్సులు తమ వద్దే కొనాలని బలవంతపు అమ్మకాలకు పాల్పడుతూ వందల్లో ఉండే రేట్లను వేలల్లో వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే జిల్లాకు రెగ్యులర్ డిఇఒను నియమించి, ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిఇఒ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జాబు ఆశిష్ కుమార్, అక్షిత్, కరుణాకర్ పాల్గొన్నారు.

# రహదారిపైనే వర్షపు నీరు

## ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు



**ప్రజాపక్షం/కేరమేరి :** కేరమేరి పంచాయతీలోని పలు రహదారులు అధ్వానంగా మారడంతో రోడ్లపై వర్షపు నీరు చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేరమేరిలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు నీరంతా మడుగులా చేరింది. మండలంలోని పలు రహదారుల్లో ఇదే దుస్థితి ఎదురవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా నీరు నిలుస్తుండడంతో రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయి. రోడ్డు పక్కన షాపులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న వ్యాపారులు ఈ మురుగునీటి కారణంగా తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఒకసారి వర్షం కురిస్తే వారం రోజుల పాటు నీరు నిల్వ ఉండడం వల్ల షాపులకు కస్టమర్లు ఎవరూ రావడం లేదని వారు వాపోతున్నారు. ఈ సమస్యలను పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లపై వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

# పిల్లలను నీటిలో తోసేసి తానూ ఆత్మహత్య చేసుకున్న తండ్రి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టులో తన ఇద్దరు పిల్లలను తోసేసి తండ్రి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట్‌కు చెందిన బోయి కృష్ణ(34) తన భార్య సవితతో కలిసి పటాన్‌చెరువులో నివాసం ఉంటూ పెయింటర్‌గా పనిచేసేవాడు ఇద్దరు పిల్లలు రక్షిత్(9), అనన్య(5). తన భార్యతో తరచూ గొడవపడి పిల్లలను నీకు దక్కకుండా చేస్తానని బెదిరించేవాడని, ఇదే క్రమంలో 10వ తేదీనా ఉదయం 9 గం.లకు ఇంటి నుండి బయలుదేరి నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు వచ్చి పిల్లలతో కలిసి తామ తాను చనిపోతున్నట్లు అల్లుడు నవీన్‌కు వాట్సాప్‌లో మెసేజ్ చేసి పిల్లలను నీటిలో తోసేసి తాను సైతం నీటిలో దూకి మునిగి చనిపోయారు. పోలీసులు గాలింపు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంసాగర్ పోలీసులు తెలిపారు.

# అంగన్‌వాడీలను బలోపేతం చేయండి

## అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు దేవగంగు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** చిన్న పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించే అంగన్‌వాడీలను మరింత బలోపేతం చేయాలని సిఐటియు నిజామాబాద్ జిల్లా అంగన్‌వాడీల సంఘం అధ్యక్షురాలు దేవగంగు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించడం పట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు ఇబ్బందులు ఏర్పడతాయని ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు మోర్తాడ్ తహసీల్దార్ వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు మేమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించిందని వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలియక కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలకు పిపిఎం శ్రీ పాఠశాలలో 4,131కేంద్రాలను ఏర్పాటు చేసిందని వీటిని వెంటనే ఉపసంహరించాలని ఆమె అన్నారు. దాదాపు 50ఏండ్లుగా గ్రామాలలో 70వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పూర్వ ప్రాథమిక విద్యను పటిష్టం చేస్తూనే ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్నారని అయినప్పటికీ వారి సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 15,000 పోస్టులను భర్తీ చేయాలని, కార్యకర్తల వేతనాన్ని 18వేలకు పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. 2017నుంచి బకాయి పడ్డ టీఏ డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. పదవి విరమణ పొందిన అంగన్‌వాడీ సిబ్బందికి వెంటనే డబ్బులు చెల్లించాలన్నారు. కేంద్ర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూచనల మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలకు బిఫిఒ విధులను తప్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ సమాచారాన్ని అందించడానికి ఇచ్చిన ఫోన్లు పని చేయడం లేదని,అందువల్ల వాటి స్థానంలో 5జి నెట్వర్క్‌తో పనిచేసే ఫోన్లు కార్యకర్తలందరికి అందచేయాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పక్క భవనాలు నిర్మించాలని, సమ్మె కాలంలో మృతి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ ఒక్కొక్కరికి రెండు లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ ముగింపు



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన ఉచిత బాక్సింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. కాగజ్‌నగర్ పట్టణంలోని ముత్తు బాక్సింగ్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరంలో బాలురు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని బాక్సింగ్ ప్రాథమిక నైపుణ్యాలు, ఫిట్నెస్ వ్యాయామాలు, క్రమశిక్షణ, స్వీయ రక్షణ పద్ధతులపై శిక్షణ పొందారు. యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించి, ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముర్ల మధు, జయేందర్, చైర్మన్ శివనాయర్, కార్యదర్శి మధురై శేఖర్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అశ్వక్ హైమద్, కోనేరు శ్రీకాంత్, రాకేష్, సాయికుమార్, శివ, వంశీ పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో ఒక గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు దాదాపు 70 ఏళ్లు ఉంటాయని పేర్కొన్నారు. మరణించిన వ్యక్తి ఆకుపచ్చ రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్, నీలం రంగు నైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. అతని ఎడమ చేతి పై లక్ష్మణ్‌దాస్ అని పచ్చబొట్టు పొడిచి ఉందని వివరించారు. సదరు ఆనవాళ్లు గల వ్యక్తి గురించి ఎలాంటి సమాచారం తెలిసినా, మృతుడిని గుర్తించిన వారు ఎవరైనా ఉంటే వెంటనే తలమడుగు పోలీస్ స్టేషన్ ఎస్పైని సంప్రదించాలని పోలీసులు కోరారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎల శిక్షణ శిబిరం

**ప్రజాపక్షం/నేరడిగొండ:** ఇచ్చోడ మండలంలోని గంగారెడ్డి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్లందరూ ఈ శిక్షణ తరగతులకు సకాలంలో హాజరూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలో మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే లక్ష్యంగా శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ నూతన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ డాక్టర్ కొత్తపల్లి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ఉపాధి అవకాశాలు కల్పించాలనే సత్సంకల్పంతోనే ఈ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రెండు నెలల పాటు కొనసాగే ఈ శిక్షణలో కుట్టు వృత్తికి సంబంధించిన పూర్తి నైపుణ్యాలను అందజేస్తామని పేర్కొన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తామని చెప్పారు. స్థానిక మహిళలు, యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సుజాత, ఆర్‌పి మాధవి, ఇన్స్ట్రక్టర్ సవిత, వినోద, నాగమణి, కల్పన, దెబ్బటి శ్రీనివాస్, వసంత్ పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగ విత్తనాలు

## మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి

**ప్రజాపక్షం/మందమర్రి :** రైతుల సాగు ఖర్చులను తగ్గిస్తూ అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ శాఖ జీలుగ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందుబాటులోకి తీసుకొచ్చిందని మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి తెలిపారు. మందమర్రి మండల రైతుల కోసం మొత్తం 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు ఆమె వెల్లడించారు. ఇందులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద 25 క్వింటాళ్లు (83 బ్యాగులు), మందమర్రి ఆగ్రోస్ వద్ద మరో 25 క్వింటాళ్లు (83 బ్యాగులు) నిల్వ ఉంచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న ఈ పథకం ద్వారా రైతులు సగం ధరకే నాణ్యమైన విత్తనాలను పొందే అవకాశం ఉందని తెలిపారు. 30 కిలోల బరువు కలిగిన ఒక బ్యాగ్ పూర్తి ధర రూ.4,905 కాగా, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీగా రూ.2,452.50 అందిస్తుండటంతో రైతు కేవలం రూ.2,452.50 మాత్రమే చెల్లించి ఒక బ్యాగ్ విత్తనాన్ని పొందవచ్చునని వివరించారు. ఒక బ్యాగ్ విత్తనం ఒక హెక్టార్ సాగు విస్తీర్ణానికి సరిపోతుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ వివరాలతో తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు. విత్తనాల పంపిణీ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

# అడవిలో అస్థిపంజరం కలకలం

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగపల్లి అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తికి చెందిన అస్థిపంజరం లభ్యమవడంతో తీవ్ర కలకలం రేగింది. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి కేవలం ఎముకలు మాత్రమే మిగిలి ఉండటంతో ఘటన పలు అనుమానాలకు తావిస్తోంది. సారంగపల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి కేశవగేని బాలయ్య శుక్రవారం ఉదయం తన మేకలను మేపేందుకు అటవీ ప్రాంతంలోకి వెళ్లిన క్రమంలో అడవి లోపల ఒక వ్యక్తి అస్థిపంజరం రూపంలో పడి ఉండటాన్ని గమనించాడు. భయాందోళనకు గురైన బాలయ్య వెంటనే గ్రామ సర్పంచ్ బచ్చలి రాములుకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య, సర్పంచ్‌తో పాటు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి, కేవలం పుర్రె, చేతులు, కాళ్ల ఎముకలు మాత్రమే మిగిలి ఉన్నట్లు గుర్తించారు. అస్థిపంజరం సమీపంలో లేత నీలం రంగు ప్యాంటు, దానికి బెల్టు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతదేహంపై చర్మం, మాంసం పూర్తిగా లేకపోవడంతో అడవి జంతువులు తినివేసి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతుడు ఎవరు, ఎప్పటి నుంచి అక్కడ ఉన్నారు, మృతి ఎలా సంభవించింది అనే విషయాలు మిస్టరీగా మారాయి. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య మందమర్రి పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వక ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బచ్చలి రాములు, కేశవగేని బాలయ్య, పుప్పాల సవ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి ఎల్లంకి నారాయణ గౌడ్ సోదరుడు అరుణ్ గౌడ్, తుపాకులపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కిష్టయ్యలు ఇటీవల మృతి చెందగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హరికృష్ణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, మన్సూర్, సర్పంచ్ మొతిబాయి లక్ష్మణ్ సింగ్, మాజీ సర్పంచ్ లు పూల అర్జున్, వెంకటేష్, మాధవ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, ఉప సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్, నాగభూషణం, వార్డు సభ్యులు నరహరి, భాస్కర్, మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంతయ్య, నాగేష్, రవిశంకర్, రాజు, నవీన్, రమేశ్, భూషణం, యాదగిరి, ఆనంద్, నాగరాజు, నరేష్, శ్రీశైలం, శ్రీనివాస్, దుర్గయ్య, రఫీద్, రవి పాల్గొన్నారు.

## వంట కార్మికులకు అవగాహన కల్పించిన ఎచ్ఎం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రంలోని పీఎం హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంట కార్మికులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 23 నుండి విద్యార్థులకు సెలవులు ఇచ్చన సందర్భంగా ఈ నెల 15 నుండి స్కూల్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా విద్యాధికారి రాజు ఆదేశాల మేరకు వంట రూములను సున్నం వేయించి వంట పాత్రలను శుభ్రం చేసుకోవాలన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి బోజన సౌకర్యం కల్పించాలని భోజనం విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పాఠశాల ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయరాములు గౌడ్, వెంకటేష్, మహేందర్, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిసిఒ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో రామయంపేట సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డిసిఒ పద్మ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించి త్వరత గతిన కొనుగోలును పూర్తి చేసి రైస్ మిల్లులకు ధాన్యం పంపించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నర్సింలు, సెక్రెటరీ జ్యోతి, సెంటర్ ఇన్చార్జి స్వామి, రైతుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అడ్మిషన్లపై గ్రామాల్లో మైకుల ద్వారా ప్రచారం

### అడిషనల్ కలెక్టర్ ఆదేశం ! వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల శాతాన్ని పెంచేందుకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో మైకుల ద్వారి విస్తృత ప్రచారం కల్పించాలని కోరుతూ కళాశాల అధ్యాపక బృందం శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వెంకటేశ్వర్లుకు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ వినతిపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న ఉన్నత విద్యావకాశాలు, వసతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో వెనువెంటనే మైకుల ద్వారా పబ్లిక్ అనౌన్స్‌మెంట్ చేయించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరడం ద్వారా విద్యార్థులకు లభించే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ తక్షణ నిర్ణయం పట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## జిఆర్‌పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో అడ్మిషన్ డ్రైవ్ సమీక్ష




**ప్రజాపక్షం/భైంసా :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భైంసాలో జూన్ 6 నుండి 12 వరకు నిర్వహించిన అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.రఘునాథ్ మాట్లాడుతూ, గ్రామీణ పట్టణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలను చేరవేయడమే లక్ష్యంగా అడ్మిషన్ డ్రైవ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. అడ్మిషన్ల పెంపు కోసం అధ్యాపక బృందాలు వివిధ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉన్నత విద్యా ప్రాధాన్యత, ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే కరపత్రాల పంపిణీ, పోస్టర్ల ప్రదర్శన, సోషల్ మీడియా ప్రచారం, గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. అడ్మిషన్ ఇన్‌చార్జి డా.జే. భీంరావు మాట్లాడుతూ, నకళాశాలలో అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సులు, ఉపకార వేతనాలు, మౌలిక వసతులు ఉపాది అవకాశాలపై విస్తృత ప్రచారం చేపట్టినట్లు వివరించారు. ఐక్యూసీ కోఆర్డినేటర్ డా.యు.రవికుమార్ కళాశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో సీనియర్ అధ్యాపకులు డా.ఎం.శంకర్, డా.ఆర్ రాజు, డా.ఓం ప్రకాష్, డా.సంతోష్, డా.కల్పన, డా.నాహెదా, సురేందర్, దివ్య శ్రావణ్య ముత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూన్ 15న కళాశాలలో ఎం.ఏ. ఇంగ్లీష్, ఎం.కాం పీజీ కోర్సులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని కోర్సుల వివరాలు తెలుసుకోవాలని సూచించారు. కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు కొనసాగుతున్నందున అర్హులైన విద్యార్థులు వెంటనే అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

## నిర్మల్‌లో ముగిసిన అటవీ శాఖ 12 రోజుల ప్రత్యేక కార్యాచరణ

### విజేతలకు బహుమతుల ప్రదానం




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 12 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసింది. ముగిపు వేడుకలకు జిల్లా అటవీ అధికారి శ్రీ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఐఎఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన ఈ 12 రోజుల పాటు జిల్లాలోని విద్యార్థులు, యువత మరియు ప్రజలకు పర్యావరణ పరిరక్షణ , వన్యప్రాణుల సంరక్షణ, గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) ప్రభావాలు, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు మరియు ప్లాస్టిక్ నిషేదం వంటి కీలక అంశాలపై అటవీ శాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోటీలు ప్రశంసా పత్రాల పంపిణీ విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొదించేందుకు ఈ సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాసం మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు మెమొంటోలు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమేకాదని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పచ్చని మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు అందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హాజరైన అధికారులు, సిబ్బంది ఈ ముగింపు కార్యక్రమంలో నిర్మల్ అటవీ మండలాధికారి శ్రీమతి నాగిని బాను, అటవీ క్షేత్రాధికారి శ్రీజి.రామకృష్ణారావు, ఉప అటవీ ఏత్రాధికారి శ్రీ ఎండి నజీర్‌ఖాన్, అటవీ శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో ఎఒ తనిఖీలు

### రికార్డులు పరిశీలన , రసీదులు తప్పనిసరి !



ప్రజాపక్షం / దిలావర్‌పూర్ : మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రాజశేఖర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో దుకాణాల్లోని నిల్వలు, రికార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ , ఫర్టిలైజర్ షాపుల యజమానులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని, రైతులకు ఎరువులు విక్రయించే సమయంలో తప్పనిసరిగా రసీదులు, బిల్లులు ఇవ్వాలని సూచించారు. స్టాక్ రికార్డులలో ఏలాంటి వ్యత్యాసాలు ఉన్నా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఖరీఫ్ సాగు పనులు ఊపందుకుంటున్న తరుణంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని యజమానులను ఆదేశించారు.

## మన బడి పండగ కరపత్రాలు ఆవిష్కరించిన ఎం.ఇ.ఒ.

### మన బడి పరిరక్షణ టీం చైర్మెన్ సుంకేట మహేశ్‌బాబు



**ప్రజాపక్షం/భైంసా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన బడి పండగ కార్యక్రమంలో భాగంగా భైంసా పట్టణంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడెల్లు శ్రీనివాస్, భైంసా మండల విద్యాధికారి చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మన బడి పరిరక్షణ టీం చైర్మెన్ సుంకేట మహేశ్‌బాబు, ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, ఉచిత విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా మన బడి పండగ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతీ గల్లీకి వెళ్ళి తల్లిదండ్రులను చైతన్యపరుస్తామని తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు గల్లీ సమావేశం నిర్వహించచనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మన బడి టీం సభ్యులు రామోజీవార్ గంగాప్రసాద్, ఆకోజీ పవన్ కుమార్ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ టు గోవా ఆర్‌టిసి ప్రత్యేక బస్సు

### ఒకే ట్రిప్‌లో పుణ్యక్షేత్రాల దర్శనం, గోవా టూర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పర్యాటకులకు, పుణ్యక్షేత్రాల సందర్శకులకు తెలంగాణ ఆర్టీసీ నిర్మల్ డిపో ఒక సువర్ణావకాశాన్ని ప్రకటించింది. నిర్మల్ డిపో నుండి గోవాకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కే.పండరీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసు జూన్ 24వ తేదీ సాయంత్రం నిర్మల్ బస్టాండ్ నుండి బయలుదేరుతుంది. ప్రయాణంలో భాగంగా జూన్ 25వ తేదీ ఉదయం నాందేడ్ గురుద్వారా, తుల్జాభవాని టెంపుల్, పండరిపూర్, విఠలేశ్వర రుక్మిణీ మాత మందిరాలతో పాటు కొల్హాపూర్ లక్ష్మీ దేవి మందిరాన్ని ప్రయాణికులు దర్శించుకోవచ్చు. దర్శనాలు ముగించుకొని అదే రోజు రాత్రి బయలుదేరి జూన్ 26వ తేదీ ఉదయం బస్సు గోవా చేరుకుంటుంది. జూన్ 26 రాత్రితో పాటు, 27వ తేదీలు పగలు, రాత్రి కూడా పర్యాటకులు గోవాలోనే గడిపేలా షెడ్యూల్ రూపొందించారు. అనంతరం 27వ తేదీ రాత్రి గోవా నుండి తిరుగు ప్రయాణమై జూన్28వ తేదీన బస్సు తిరిగి నిర్మల్ చేరుకుంటుంది. ఈ టూర్ ద్వారా ప్రయాణికులు ఒక రాత్రి రెండు పగళ్ళు గోవాలో విహరించే వీలుంటుందని డిఎం పండరీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ప్రయాణానికి ఒకరికి కేవలం 5130 రూపాయల చార్జీ మాత్రమే నిర్ణయించామని, అయితే భోజన వసతి సౌకర్యాల ఖర్చులను ప్రయాణికులే స్వతంగా భరించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే ఆసక్తి గలవారు ఆన్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా గానీ, లేదా నిర్మల్ బస్టాండ్‌లోని రిజర్వేషన్ కౌంటర్ ద్వారా గానీ ముందుగానే టిక్కెట్లు బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. టూర్‌కి సంబందించిన మరిన్నీ వివరాల కోసం ప్రయాణికులు 9959226003, 7382842592 నంబర్లలో సంప్రదించవచ్చని డీఎం తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన గుజ్జ నరసయ్య (85) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు నాయకుల ద్వారా రూ.5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చలమేటి నాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు, లచ్చపేట రాములు గౌడ్, లక్ష్మి నర్సింలు, తాడెం మల్లేశం ఉన్నారు.

# ఫిర్యాదు పై విచారణ జరిపిన డిఎసస్పి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు పై సిరిసిల్ల డిఎస్పి నాగేంద్రచారి రాచర్ల గొల్లపల్లిలో శుక్రవారం విచారణ జరిపారు. అదే గ్రామానికి చెందిన వాసు గౌడ్ అనే వ్యక్తి పై పద్మ అనే మహిళ ఇచ్చిన పిర్యాదు మేరకు డిఎస్పి నాగేంద్ర చారి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపారు. విచారణ సమయంలో డిఎస్పి వెంట గొల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, హెడ్ కాని స్టేబుల్ షబ్బీర్ అలీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సేవా భావంతో పనిచేస్తే గుర్తింపు ఉంటుంది



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రం లోని కేడీసీసీ బ్యాంకులో పనిచేస్తున్న సూపర్ వైజర్ నరేష్, కోశాధికారి రాహుల్ కు ఘ నంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో పనిచేసే ప్రతి ఉద్యోగి సేవ భావం దృక్పథంతో పనిచేస్తేనే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. బదిలీ పై వెళుతున్న వారి సేవలను కొనియా డుతూ పిఎస్సిఎస్‌కు సంబంధించి చాలా చక్కగా విధులు నిర్వహించారని అన్నారు. భవిష్యత్తులో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకో వాలని తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ దామోదర్, సహకార సంఘాల సిబ్బంది, పాల్గొన్నారు.

# పపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్‌లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లా డుతూ బాల కార్మికులు లేని బాల కార్మిక రహిత నూతన సమాజాన్ని నిర్మించడానికి సమాజం లోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్య తగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తారన్నారు. బాలకార్మిక వ్యవస్థ వలన బాలలు విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు సంతోషకరమైన బాల్యాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, వనప్రేమి గోకా రామ స్వామి, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్ర బోయిన రాజశేఖర్, వంగళ రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్, ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్వామివారిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆలయ మండపంలో అర్చ కులు, వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమా దేవి, డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో జి. అశోక్ కుమార్, ప్రోటోకాల్ మరియు ఆలయ పర్యవేక్షకులు శ్రీ జి. శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి రూ. 1.21లక్షల విరాళం అందజేత

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఆలయ రిటైర్డ్ ఏఈఓ బ్రహ్మాన్నగారి శ్రీనివాస్, అరుణ దంపతులు ఒక లక్ష ఇరవై ఒక వేల నూట పదకొండు రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరు గైన సౌకర్యాల కల్పన, దేవస్థాన సేవా కార్యక్రమాల విస్తర ణకు తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించి నట్లు తెలిపారు. విరాళాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధి కారి ఎల్. రమాదేవి కి అందజేయగా, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారం, దాతల ఉదారతతో రాజన్న ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం దేవస్థాన ప్రగతికి ఎంతో దోహదపడుతోందని ఈవో అన్నారు.

# పార్టీ కోసం పనిచేసే వారికి గుండెల్లో పెట్టుకుంటాం...

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** పార్టీ కోసం పనిచేసే వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, పార్టీకి ద్రోహం చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎంఎల్ఏ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11, 29 డివి జన్ల బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశాన్ని శుక్రవారం రామ న్నపేటలోని మణిదీప గార్డెన్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆశీర్వాదం, దేవుని అనుగ్రహం, కార్యకర్తల కృషితో 4 సార్లు ఎంఎల్ ఏగా గెలుపొందడం జరిగిందని, నాకు ఏ బిజినెస్ లేదని, నాకు ఉన్న పనల్లా ప్రజా సేవ తప్పా అధికారం ఉన్న లేకున్నా ప్రజల మధ్యలో ఉన్న అధికారంలో ఉన్నప్పుడు వినూత్న కార్యక్రమాలు ప్రజల్లో ప్రజా సమస్యల పరి ష్కారం కోసం పనిచేశానని, కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉన్నానని దాదాపు 60వేల కుటుంబాలకు నిత్యా వసర సరుకులు అందిచానని, వైద్య సేవలు అందేలా చూశానని, రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగురుతుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి కృషి చేశానని, పార్టీ మారిన వారి విషయంలో కార్యకర్తల అభిష్టం మేరకు నడు చుకుంటామని, కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటానని, రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని, కొందరు స్వార్థంతో పార్టీ లోకి వచ్చి పదవులు పొంది మరల పార్టీలు మారొచ్చు. వారితో మాకు పోయింది ఏమి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలని, త్వరలో పార్టీ కమి టీలు ఏర్పాటు అవుతాయని, పార్టీ సభ్యత్వ నమోదును ఈ సారి ఆన్‌లైన్‌లో చేపట్టనున్నామని, మనం పోరాట ఉద్యమ పార్టీగా, అధికార పార్టీగా, ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా మనం సమర్థవంతంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొ రేటర్లు వద్దిరాజ్ గణేష్, జోరిక రమేష్, నాయకులు రామ్మూర్తి, ఇన్‌చార్జి కాయిత రఘువీర్ రెడ్డి, సదాంత్, ప్రసాద్, షఫీ, రాము, రమేష్, చందు, జగన్, శేఖర్, వాసు, వివేక్, ఎలీషా, దివ్య, దీప్తి, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కనసన్నలోనే మట్టి మాఫియా



**ప్రజాపక్షం/నర్సంపేట :** ఎమ్మెల్యే మాధవరెడ్డి కనసన్నలోనే మట్టి మాఫియా నడుస్తుందని, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల నుండి అక్రమంగా అనుమతులను పొంది మట్టి దందా నిర్వహిస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శిం చారు.నర్సంపేట పట్టణంలోని బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులపై కాంగ్రెస్ పార్టీ నాయకుల మట్టి మాఫియా, మోరం మాఫియా దాడిని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు మట్టి మాఫియాగా మారారని, నర్సంపేటలో ఎన్ని చోట్ల మట్టికి అధికారులు అనుమతులు ఇచ్చారు ఎంత మట్టిని తరలిం చారు ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజల సంపదను కొద్ది మంది కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే దోచిపెడుతు న్నాడని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ముసు గులో మట్టి దందా నిర్వహిస్తున్నారని, అనుమతులు ఇచ్చిన అధికారుల పైన ఎంక్వైరీ చేయాలని, మట్టి దందాతో రాష్ట్ర ప్రభుత్వం నష్టపోతుందని, నిబంధనలు పాటించాలని అడిగిన అధికారుల పైన ఈ రకంగా విచ్చల విడిగాదాడులు చేస్తారని ప్రశ్నించారు. మట్టి టిప్పర్ లకు పోలీస్ ఎస్కార్ట్ పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ఖనజాభి వృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్, కౌన్సి లర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ మండల పార్టీ అధ్య క్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ ప్రధాన కార్యదర్శి, పట్టణ మహిళా కార్యదర్శి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం 200 మందికి పైగా పరీక్షలు



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వ ర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహిం చారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా పుష్పగిరి కంటి ఆసుపత్రి ఇంచార్జీ మహేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు,మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం, డాక్టర్ అమరేందర్ రావు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 200 మందికి పైగా ప్రజలు విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీ క్షలు పూర్తి చేసుకున్న రోగులకు వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ నెల 21న కంటి అద్దాల పంపిణీ : గతంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఈ నెల 21వ తేదీ (ఆదివారం) ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలోనే ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయనున్నట్లు ఆసుపత్రి ఇన్చార్జి మహేందర్ యాదవ్ ఈ సంద ర్భంగా వెల్లడించారు.అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చంరావు,గాదం శ్రీని వాస్,కోలా విజయ్ గౌడ్‌తో పాటు తదితరులున్నారు.

# పోచమ్మ తల్లికి ఘనంగా మొక్కులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని రాతిపెల్లి గ్రామంలో వెలిసిన పోచమ్మ తల్లికి గ్రామస్తులు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మొక్కులు చెల్లించుకుంటారు. ఇందులో భాగంగానే శుక్రవారం నాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్,తమ బంధువుల తో పాటు మరి కొంత మంది గ్రామస్తులతో కలిసి పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు.అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోచమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ,రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకు న్నట్లు తెలిపారు.పాడిపంటలు సమృద్ధిగా పండి,ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ అమ్మవారిని వేడుకు న్నట్లు వారు పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో పలువురు గ్రామ స్తులు,భక్తులు పాల్గొన్నారు.

# మంథని నూతన సిఐగా బుద్దే స్వామి



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బుద్దే స్వామి నియమితుల య్యారు. మల్టీ జోన్1 పరిధిలో 8 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ప్రస్తుతం ఆసిఫాబాద్ సీసీఎస్ లో ఉన్న బుద్దే స్వామిని మంథనికి బదిలీ చేయగా,ఇక్కడ పనిచేస్తున్న సీఐ బి.రాజును ఐజీపీ కార్యాలయానికి బదిలీ చేశారు.